# పరిశుద్ధపరచుట అను సిద్ధాంతము

## The Doctrine of Sanctification

**పాఠ్యోద్దేశము:** దేవుని యెడల ఒక క్రైస్తవుడు కలిగియున్న సమాధానము, పవిత్రపరుచు కొనుటకు ద్వారమును ఎలా తెరచునో చూపించుట.

**లేఖనము:** రోమా 6:12-23.

**పదనిర్వచనము:**

1. పరిశుద్ధపరచుట -పరిశుద్ధత: (గ్రీకు పదం, హగియాస్‌మోస్) రోమా 6:19-22. దేవునికి ప్రత్యేకింపబడుట. పవిత్రపరుచుట అనునది విశ్వాసుల కొరకు దేవుని చేత ముందుగా నిర్ణయింపబడిన స్థితి. ఇది మనలను పిలచిన దేవుని కృపలో ఉన్నది. ఇది పవిత్రపరుచుకొనుటకు సంపాదించు కొనుటకై ప్రారంభించు క్రైస్తవ జీవితమైయున్నది. ఇందువలన మనము పరిశుద్ధులమని పిలువబడుచున్నాము.
2. పరిశుద్ధుడు -పరిశుద్ధమైన (హగియోస్): ప్రత్యేకింపబడుట, వేరుచేయుబడుట.

   పరిశుద్ధుడు అను పదము క్రింది లేఖనములలో అనువదింపబడెను.

   రోమా 1:7, 8:27; 12:13; 15:25; 26,31; 16:2,15. పరిశుద్ధమైన అను పదము క్రింది లేఖనములలో అనువదింపబడెను. రోమా 1:2; 7:12; 11:16; 12:1; 16:15.
3. పరిశుద్ధపరచబడెను: (హగియాజొ) వేరు చేయబడు, ప్రత్యేకింపబడు, రోమా 15:16 చూడుము.

పైన అనువదింపబడిన గ్రీకు మూల పదముల పోలికను గమనించుము. అనువాదకులు పరిశుద్ధపరచుట మరియు పరిశుద్ధత అను పదములను పరస్పరము మార్చియుండిరి.

## ఉపోద్ఘాతము

ముందుగా ఇతర అంశములు కొన్నింటిని గ్రహించకుండా బోధింపకూడని చాలా అంశములు దేవుని వాక్యములో ఉన్నవి. పరిశుద్ధపరచుట అను సిద్ధాంతము వాటిల్లో ఒకటి. ఈ గొప్ప అంశమును మనము చేరుటకు మునుపు నీతిమంతునిగా తీర్చు సిద్ధాంతమును మనము తప్పక గ్రహించవలెను. అయినప్పటికిని క్రీస్తునందు ఇప్పుడు దేవుని నీతి కనుపరచబడెనను సత్యమును స్థాపింపకముందు మనము నీతిమంతునిగా తీర్చు సిద్ధాంతము గూర్చి మాట్లాడలేము. మృతులలో నుండి సజీవులైన వారివలెనుండి దేవునికి మన అవయవములను నీతి సాధనములుగా ఉంచుకొని మనల్ని మనము దేవునికి అగుపరచుకోవలెనని హెచ్చరింపబడితిమి (13వ వచనం). నీతి సాధనములుగా అగపరుచుటకు మొదటిగా మనము దేవుని నీతి బయలుపరచబడుటను చూడవలెను. దీనిని మనము యేసుక్రీస్తు చర్యలయందు కలిగియున్నాము. దేవుని నీతికి సంబంధించిన పాఠములు 2వ భాగములో ఉన్నవి, వాటిని మరోసారి చూడుము.

దేవుని నీతి బయలుపరచబడు చోటైన "క్రీస్తునందు" మనము పాలుపొందుటకు క్రియా న్యాయమునకు విభిన్నముగా విశ్వాస న్యాయము క్రైస్తవులమైన మనకు అవసరమైయున్నది. మనము సమర్పించుకొని మారుమనస్సు పొందిన ఉపదేశ క్రమమునకు హృదయపూర్వకముగా లోబడినవారమైతిమి (17వ వచనం). అయిననూ, మనము ఇంకను మంచి చెడుల తెలివితో పాటుగా ఆదాము స్వభావమును కలిగి యున్నాము. మన స్వంతక్రియల చేత మనము పాపులమని తెలియజేయబడును. కాబట్టి, పాపము మన యజమాని కాకుండు నిమిత్తము ధర్మశాస్త్రము యొక్క హక్కుల నుండి క్రైస్తవులను దేవుడు విడిపించెను (14వ వచనం).

దేవుని పట్ల మరియు ఆయన నీతి పట్ల మన వైఖరి ఏమైయుండాలి? క్రీస్తులోనికి మనము మార్చబడక ముందు అపవిత్రతను మరియు అతిక్రమమును మనము సేవించియున్నట్లుగా ఇప్పుడు దేవుని నీతిని సేవించుటకు బలముగా మన శరీరము యొక్క అవయవములను సమర్పించవలెను (19వ వచనం). దేవుని నీతికి క్రైస్తవులు బానిసలుగా మారు స్థితి ఇదే. ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు అనునది మన నూతన వైఖరియైయున్నది (రోమా 3:4). బానిసత్వము అనే వైఖరిని మనమెప్పుడైతే స్వీకరిస్తామో అది పరిశుద్ధపరచుటకు నడిపించునని పౌలు చెప్పాడు.

## పాఠము

బాప్తిస్మమునకు ముందు మన క్రొత్త జన్మ ప్రక్రియలలో మానవుని భాగము విశ్వాసము మరియు పశ్చాత్తాపములైయున్నవి. నీతిమంతునిగా తీర్చబడుట మరియు పరిశుద్ధపరచుట అను వీటియందు ఒక క్రైస్తవుని భాగము ఇంకనూ విశ్వాసము మరియు పశ్చాత్తాపములైయున్నవి. "క్రీస్తునందు" విశ్వాసము చేత నడుచుటను మనము కొనసాగించెదము. మరియు మన నీతిని మనము వృద్ధి చేసుకొనునప్పుడు దేవుడు మనలను నీతిమంతులనుగా ఎంచును. మన విశ్వాసమునకు మనము విధేయులమై యున్నాము (రోమా 1:5). మన కొరకైన దేవుని చిత్తమును మనము మరింతగా తెలుసుకొనునప్పుడు "క్రీస్తునందు" **పశ్చాత్తాపవైఖరిని** మనము పోషించుదుము. పశ్చాత్తాప వైఖరితో విశ్వాసమూలముగా మనము నడుచునప్పుడు దేవుడు మనలను పరిశుద్ధులు అని పిలుచును. పదనిర్వచనములో 2వ సంగతిని మరిము లేఖనములను చూడుము. ఈ లోకములో దేవుడు మనల్ని దేవుని కుమారులవలె ఉన్న ప్రత్యేక సేవ కొరకు ప్రత్యేక పరుచును. పరిశుద్ధపరచుట అనేది దేవుని కుమారుల గుటకు క్రైస్తవుల యొక్క అభివృద్ధియై యున్నది. మన మనస్సులలో మరియు హృదయములలో పరిశుద్ధులుగా మారుటకు మనము పనిచేయునప్పుడు దేవుని కృపచేత, ఆయన మనలను పరిశుద్ధులనుగా ఎంచును (మత్తయి 5:3-12).

ఇది యేసు రక్తములో క్రొత్త నిబంధన (హెబ్రీ. 8:10-12). ఇది అంత తేలికైన అభ్యాసము (course) కాదు (హెబ్రీ. 12:5-11). అదే సమయములో మన ఆత్మీయ ఎదుగుదలను బట్టి ఇది ఆనంద దాయకమైనది (రోమా 5:3-5). ఆత్మీయ ఎదుగుదల అనేది మనయొక్క పరిశుద్ధపరచుట అను దానిని వివరించు మరొక మార్గమైయున్నది. అపొస్తలుడైన పేతురు దీనికి సంబంధించిన మూలాధారములను 1 పేతురు 1:13-16లో వివరించెను. ఇది మనస్సు మరియు హృదయము ఎదుగుదల విషయము. నీతి అనునది ప్రవర్తనాపూర్వకమైన ఎదుగుదల విషయమైయున్నది. అవి కలిసి పనిచేస్తాయి కాని ఒక మంచి మనస్సు నుండి మరియు ఒక మంచి హృదయము నుండి మంచి అలవాట్లు వచ్చునని మనము గ్రహించెదము (మత్తయి 7:24).

అయిననూ, విశ్వాసమునందు ఆధారము గల ఉద్రేక వైఖరులను మనం ఆచరణలో పెట్టుచుండగా అవి "మనం ఏమైయున్నామో" అనేవిగా మారును, అబ్రాహాము యొక్క నీతి సాధనమునందు అతని విశ్వాసము "పరిపూర్ణమాయెను" (యాకోబు 2:22). అతడు విశ్వాసులకు తండ్రియని తెలియపర్చపడెను (రోమా 4:16). క్రియలు లేని విశ్వాసము పరిశుద్ధతకు నడిపించదు (యాకోబు 2:17-19). ఒక దాసుని యొక్క క్రియలు అతని యజమానిని ఘనపరచును. దేవుని దృష్టిలో క్రైస్తవులు చాలా ప్రత్యేకమైన దాసులు. మనము పరిశుద్ధులము. దేవుని మహిమపరచు మానవుని యొక్క క్రియలే ఒక పరిశుద్ధుని క్రియలైయున్నవి.

> *మనష్యులు మీ సత్‌క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచు నట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి.* *మత్తయి. 5:16*

బహుశా ఈ కథ పైనున్న విషయమును ఉదాహరించును. చాలా పనులలో నిమగ్నమైయున్న ఒక వ్యాపారస్తుడు విస్తారమైన పూలతోట కలిగిన ఒక సొత్తును కొన్నాడు. అతడు స్థానిక పూలతోట సమాజమునకు సంబంధించినవాడు మరియు అతని వ్యాపార సంవత్సరములలో తన తోటను అతని స్నేహితులకు చూపించుట చేత ఎంతో సంతోషించెను. అయితే అతని తోటను కాపాడుటకు ఇప్పుడు అతడు చాలా పనులలో ఉన్నాడు. కాని పూలతోట సమాజములో తన గౌరవ హోదాను కాపాడుకొనుటకు అతడు కోరిక కలిగియున్నాడు. అతని తోట పట్ల జాగ్రత్త వహించుటకు ఒక పని వానిని అతడు ఏర్పాటు చేసికొనెను. పనివాడు చాలా కష్టపడి పని పూర్తిచేసి ఒక అందమైన పూలతోటను ఉత్పత్తి చేయుటకు బహుగా శ్రమించెను. చివరిలో అతనికి మంచి జీతము ఇవ్వబడినది.

యజమాని అతడు బాగా ప్రేమించే తన పూలతోటను స్నేహితులకు చూపించుట కొరకై అవకాశమును కలిగియున్నాడు. వారు సంతోషించి, తోటను చక్కగా అందముగా ఉంచినందుకై ఆ వ్యాపారస్తుడ్ని అభినందించుచుండగా పనివాడు ముందుకు వచ్చి ఆ పనినంతటిని చేసినది తనే అని ప్రకటించెను. తన యజమానిని ఘనపరిచేపనిని కలిగిన దాసుడు అతడు కాదు అని మనము చాలా సులభముగా గ్రహించవచ్చు.

మనకొరకు సిలువపైన యేసు చనిపోవునట్లుగా ఆయన ప్రేమను చూపించి నప్పుడు మరియు తన నీతి పట్ల విశ్వాస్యతను చూపించినప్పుడు మనము పాపములో మృతులై దేవునికి విరోధులమైయుంటిమి (రోమా 3:3,25). ఆయన ప్రేమను బట్టి మరియు న్యాయమును బట్టి మన ఆత్మీయచావు నుండి మనము పునరుత్థానము చెందియున్నాము. ఇది కృప చేతనే జరిగినది. క్రీస్తునందు మన విశ్వాసమును బట్టి మనము నీతిమంతులముగా ఎంచబడితిమి. దేవుని నీతియొక్క ఉచిత ప్రదర్శనను మనము కలిగియున్నాము. ఇది కృప చేతనే జరిగినది.

దేవుని నీతికి బానిసగా మారుట చేత మన ప్రశంసను మనము చూపినపుడు ఆయన మరింత కృపను మనకు అనుగ్రహించును. ఆయన మనలను దృష్టించి పరిశుద్ధులుగా మనలను వాడుకొనును. కృపచేత అనేక గొప్ప బహుమానములను క్రైస్తవులు ఆనందించుదురు. వాటిలో ఒక్క భాగమైనను మనము పొందియుండలేదు. ఈ బహుమానములను పొందుకొనుటకు సంవత్సరాల సమయము పట్టదు. మారు మనస్సు పొందుసమయములో ఇవన్నియు జరుగగలవు.

ఒక పరిశుద్ధుని కొరకు దీనంతటి నుండి వచ్చినది ఏమిటి? ఆత్మ యొక్క క్రొత్త మార్గములో అభివృద్ధి చెంది సేవ చేయుటకు మనం విడిపించబడ్డామనేది ప్రస్తుత జవాబు (రోమా 7:6). పరిశుద్ధాత్ముని సంరక్షణలో మన చెడ్డ వైఖరులను, చెడ్డ అలవాట్లను మార్చుకొందాము; ఇదంతయు నిందారోపణ లేకుండా జరుగును. చివరి జవాబు నిత్యజీవము (22వచనం). తీర్పు దినమున దేవుడు మన క్రియలకు తీర్పు తీర్చును. పరిశుద్ధుని క్రియలు దేవునికి సంతోషమునిస్తాయి. ఎందుకంటే అవి దేవుడ్ని మహిమపరచును (రోమా 2:6,10):

"క్రీస్తునందు" దేవుడు మనలను సజీవులనుగా చేసెను. మన విశ్వాసమును బట్టి ఆయన మనల్ని నీతిమంతులుగా ఎంచుచున్నాడు మరియు బానిసలుగా ఉండు మన వైఖరిని బట్టి ఆయన మనల్ని పరిశుద్ధులుగా పిలుచుచున్నాడు. ఇది క్రియల చేతకాదు, కాబట్టి ఒకవేళ తీర్పు దినము క్రియల ఆధారమైనను నిత్యజీవము నిజముగా ఉచిత బహుమానము అని మనము సంక్షిప్తము చేయగలము. పరిశుద్ధునిగా పనిచేయుటకు మాత్రమే దేవుడు మనల్ని అడుగుచున్నాడు.

పరిశుద్ధపరుచుట అనుదాని యొక్క సిద్ధాంతము ఏమిటి? మనము కేవలం దేవుని నీతికి దాసులుగా మారుదుము (16, 22వచనములు). అంటే మన స్వనీతి ఆలోచనలను వదిలివేస్తున్నాము. మనల్ని మనము ఘనపర్చుకొనుటకు వాడే మన స్వంత విషయాలను వదిలివేస్తున్నాము. దేవుడు సత్యవంతుడుగాను మనము ఆ సత్యమునకు బానిసలగుదుము గాక.

మనము రెండు అవకాశములను మాత్రమే కలిగియున్నాము. మనము దేవుని నీతికి బానిసగా మారగలము. లేదా పాపమునకు బానిసగా మారగలము. మన స్వంత పాత్రపై మనము అధికారము కలిగియుండలేదని కనిపించుచున్నది. మనము దేవుని పోలిక చొప్పున సృజించబడితిమి. మరియు తన బిడ్డలుగా ఉండి దేవునితో నిత్య జీవము కలిగియుండుట మన గమ్యమై యున్నది. ఆ రీతిగా చేయుటకు, దేవుని నీతికి మనము తప్పక బానిసలుగా మారవలెను.

## చర్చ కోసం ప్రశ్నలు

1. పరిశుద్ధపరచుట అను సిద్ధాంతమును మనము గ్రహించక మునుపు ఏ సిద్ధాంతము గ్రహించబడవలెను.
2. నీతి సాధనములుగా మన శరీరములను సమర్పించుకొనుటకు ముందు మనకి మనము కనుపరచవలసినది ఏమిటి?
3. పాపము మన యజమానిగా మారకుండా జాగ్రత్త పడుటకు క్రైస్తవులముగా మనము వేటి నుండి విడుదల పొందాలి?
4. దేవుని నీతి ఒక ఉచిత బహుమానము వలె ప్రజలు ఎక్కడ ఆనందించగలడు?
5. దేవుని నీతిపట్ల మనం కలిగియుండాల్సిన వైఖరి ఏమిటి?
6. పరిశుద్ధపరుచుట అను సిద్ధాంతమును వివరించుము.
7. ఒక క్రైస్తవుని క్రియలు ఎప్పుడు దేవుడ్ని మహిమపరచును? పరిశుద్ధపరచుట అను సిద్ధాంతమునకు సంబంధించి మత్తయి 5:16 ను వివరించుము.
8. ఒక క్రైస్తవుడు 100% నీతిమంతునిగా మరియు పరిశుద్ధునిగా మారుటకు ఎంతకాలము పడుతుంది?
9. క్రైస్తవులమైన మనం మన పరిశుద్ధత కార్యక్రమంలో మనం కలిగియున్న ప్రస్తుత ఆశీర్వాదములు ఏమిటి?
10. బానిసలుగా ఉన్న మన పనిలో మనము కలిగియున్న రెండు అవకాశములు ఏమిటి?